01ATP30F_01ATP30F.qxd 30-07-2025 PM 11:05 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 31 జూలై 2025 పేజీలు : 04



మంత్రి పార్థసారధికి వినతి పత్రం ఇస్తున్న జర్నలిస్టులు

# జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు పక్కా గృహాలు నిర్మిస్తాం

**వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యంపై సీఎం దృష్టికి తీసుకువెళతా**

**రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**కళ్యాణదుర్గం, జూలై 30 ప్రభాతవార్త :**
కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలతో పాటు పక్క గృహాలు కూడా నిర్మించి ఇస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు. బుధవారం కళ్యాణదుర్గం పర్యటనకు వచ్చిన సందర్భంగా స్థానిక జర్నలిస్టులు మంత్రిని కలుసుకొని జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలపై వినతిపత్రం అందజేశారు. అలాగే వెటరన్ జర్నలిస్టులు కూడా మంత్రిని కలుసుకొని వెటరన్ జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాలలో లాగా పెన్షన్స్ సౌకర్యాన్ని కల్పించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిజంలో సుదీర్ఘకాలం పనిచేసే వెటరన్ జర్నలిస్టులుగా అక్రిడేషన్ ఉన్నవారికి పెన్షన్ ఇచ్చే అంశంపై ముఖ్యమంత్రితో చర్చిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం జర్నలిస్టులు రవీంద్ర, కరణం తిప్పే స్వామి, లింగ ప్రసాద్, కృష్ణ, హరి ప్రసాద్, సుధాకర్, నరసింహ, వెటరన్ జర్నలిస్టులు జయరామిరెడ్డి, భుజంగరావు తదితరులు పాల్గొన్నారు

## బాబు హామీలన్నీ గాలి మూటలే

రాప్తాడులో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆగ్రహం.
ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం
చేయడం చంద్రబాబు నైజం,
రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో
పరిటాల కుటుంబ సభ్యులు, బంధువులను
దేవర దున్నపోతుల్లా వదిలారు.
అక్రమ కేసులకు భయపడం చట్టపరంగా
ముందుకెళ్తాం. వివరాలు 3 లో...



సమావేశంలో మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి


**శ్రీ ప్రైమ్ సుజుకి 2 వీలర్**

**జాబ్ ఉద్యోగుల అవసరం**

ఉద్యోగం : సేల్స్ ఎగ్జిక్యూటివ్, (Sales Executive, DMS operator)
అర్హతలు : ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత, సేల్స్ రంగంలో అనుభవం (2 సంవత్సరాలు), తెలుగు మరియు ఆంగ్ల భాషలలో ప్రావీణ్యం, కంప్యూటర్ నాలెడ్జ్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగి ఉండాలి.
పని వివరాలు : కొత్త కస్టమర్లను సంపాదించడం మరియు, అమ్మకాలు మరియు మార్కెటింగ్ లక్ష్యాలను చేరుకోవడం మరియు కస్టమర్ సంబంధాలను మెరుగుపరచడం.
అవకాశాలు : ఆకర్షణీయమైన జీతం మరియు ఇతర ప్రోత్సాహకాలు, వృత్తిపరమైన అభివృద్ధికి అవకాశాలు మరియు మంచి పని వాతావరణం.

: అభ్యర్థులు సంప్రదించవలసిన చిరునామా :

**శ్రీ ప్రైమ్ సుజుకి**
(20/184, హనుమాన్ సర్కిల్, Opp విశాల్ మార్ట్) గుంతకల్లు, ఆంధ్రప్రదేశ్
సంప్రదించాల్సిన వ్యక్తి : పి.మహబూబ్ దాదా ఖాన్
ఫోన్ నెంబర్ : 9492428786, 9700692771







# విశ్వసనీయతకు పట్టం.. అమర్ దేవేంద్రకు అందలం

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకంపై సర్వత్ర హర్షం**



బడబాగ్ని అమర్ దేవేంద్ర

హిందూపురం జులై 30 ప్రభాతవార్త

రెండు దశాబ్దాలుగా భారతీయ జనతా పార్టీలో వివిధ విభాగాల్లో విశేష సేవలు అందించి, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసే నిజమైన నాయకుడిగా హిందూపురంలో గుర్తింపు పొందిన బడబాగ్ని అమర్ దేవేంద్ర నాథ్ రాజు ను పార్టీ అధిష్టానం శ్రీ సత్యసాయి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా మరోసారి నియమించడంపై ఆ పార్టీ శ్రేణులు, వివిధ వర్గాల ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోంది. చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకుంటున్న చందంగా.. పార్టీ పేరు అడ్డం పెట్టుకొని స్వలాభాలకే ప్రాధాన్యత ఇచ్చే నాయకులు ఎక్కువగా ఉన్న క్రమంలో అమర్ దేవేంద్ర ఎంపిక చేసి భారతీయ జనతా పార్టీ విశ్వసనీయతకు పట్టం కట్టిందని పార్టీ కార్యకర్తల్లో అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 1975 మార్చి 5 న లేపాక్షిలో రిటైర్డ్ తెలుగు పండిట్ విద్వాన్ లోకభూషణం, కరుణమ్మ దంపతులకు జన్మించిన అమర్ దేవేంద్ర బాల్యం నుంచే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్.ఎస్.ఎస్) భావాలతో కష్టపడి పనిచేసేతత్వం అలవర్చుకున్నారు. బాల్యంలో శ్రీ సరస్వతి విద్యా మందిరంలో చదువుకొని తదుపరి ఎం.ఎ., బి.ఇ.డి. (ఎంబిఎ) తోపాటు ఆప్టెక్ లో మూడేళ్ల డిప్లమా కోర్సు అభ్యసించారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు అలవర్చుకొని భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై 2006లో ఆ పార్టీలో చేరారు. చురుకైన యువ నేతగా గుర్తింపు పొందిన అమర్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా తొలుత బాధ్యతలు చేపట్టి సక్సెస్ అయ్యారు. ఉన్నత విద్యావంతుడు, ఓబీసీ వర్గానికి చెందిన నాయకుడిగా గుర్తింపు పొందడంతో ఉమ్మడి అనంతపురం జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా పార్టీ నియామకం మిగతా 4 లో...

# క్షేత్రస్థాయి నుంచి బిజెపి బలోపేతమే లక్ష్యంగా పని చేస్తాం

**- మోదీ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్దాం - హార్టికల్చర్ పారిశ్రామిక హబ్‌గా రాయలసీమను తీర్చి దిద్దుతాం**
**- రాయలసీమ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెబుతాం - బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డివిఎన్ మాధవ్**





పార్టీ శ్రేణుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, నగరంలో నిర్వహించిన శోభా యాత్రలో పాల్గొన్న బిజెపి నేతలు

**అనంతపురం సిటీ, జులై 30 ప్రభాతవార్త**
బిజెపిని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం పోరాడుదామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డివిఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు డివిఎన్ మాధవ్ బుధవారం నగరంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం వివిధ క్షేత్రాల శాఖా కార్యక్రమం చాయ్ పే చర్చ, ఎర్రమల కొండప్ప విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, నగరంలో శోభ యాత్రను నిర్వహించి లలిత కళాపరిషత్‌లో పార్టీ శ్రేణుల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. సాయంత్రం మీడియాతో చిట్ చాట్‌తోపాటు మేధావుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ.. రాయలసీమ సమస్యలపై 2007లో చేసిన తీర్మాణాన్ని అమలు చేసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసేలా కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. జిల్లాలో హార్టికల్చర్ హబ్‌తోపాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేసే దిశగా బిజెపి కృషి చేస్తుందని పేర్కొన్నారు. హార్టికల్చర్ హబ్ అభివృద్ధిలో భాగంగా దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా కిసాన్ రైలును అనంతపురం నుంచి ప్రారంభించారని గుర్తు చేశారు. అనంతపురంలో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ రావడం శుభ పరిణామం అని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమతోపాటు టమోటా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కూడా మిగతా 4 లో...

# జాతీయ రహదారుల అభివృద్ధికై కేంద్ర మంత్రిని కలిసిన ఉమ్మడి జిల్లాల ఎంపీలు

**శ్రీ సత్యసాయి జిల్లా, జూలై 30, ప్రభాతవార్త ప్రతినిధి**
ఉమ్మడి శ్రీ సత్యసాయి అనంతపురం జిల్లాల్లో రహదారులను అభివృద్ధి పరచాలని అనంతపురం ఎంపీ శ్రీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పీకే పార్థసారథిలు కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గట్కారికి విన్నవించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని మర్యాదపూర్వకంగా కలిసి, ఉమ్మడి అనంతపురం జిల్లాలో అభివృద్ధికి అవసరమైన ప్రధాన రహదారి సమస్యలు, రద్దీ, ప్రమాదాల నివారణ, పరిశ్రమలకు కనెక్టివిటీ పెంచే మార్గాల గురించి వివరంగా చర్చించి, వాటిపై చర్యలు తీసుకోవాలని వినతులు సమర్పించారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హైదరాబాద్‌బెంగళూరు జాతీయ రహదారి (ఎన్ హెచ్44) విస్తరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఈ రహదారి రెండు రాష్ట్రాలకు ముఖ్యమైన ఐటీ, ఆర్థిక కేంద్రాలను కలుపుతున్నప్పటికీ, ఇప్పటికీ నిర్మాణం ప్రారంభం కాలేదని. తాను ఎంపీగా ఎన్నికైన ఒక్క ఏడాదిలోనే 5060 ప్రమాదాలు



కేంద్ర మంత్రి నితిన్ గట్కరికి వినతి పత్రం సమర్పిస్తున్న ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బి.కె పార్థసారథి లు

చోటు చేసుకోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రస్తుత నాలుగు లైన్ల రహదారి తీవ్ర రద్దీని ఎదుర్కోలేకపోతున్నదని, ప్రమాదాలు, ఆలస్యం, ఇంధన వ్యయం పెరిగిపోతున్నాయని వివరించారు. బ్లాక్ స్పాట్ పరిష్కారం, భద్రత చర్యలు, మొక్కల వేయడం వంటి సహాయక చర్యలు కూడా నిలిచిపోయిన నేపథ్యంలో వెంటనే 6 లైన్ల విస్తరణ లేక ఎక్స్‌ప్రెస్‌వే అవసరమని అభ్యర్థించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని శింగనమల క్రాస్ వద్ద వెహికల్ అండర్‌పాస్ నిర్మాణాన్ని తక్షణమే ప్రాజెక్టులో చేర్చాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రాంతం ట్రాఫిక్‌గా బాగా నిండిపోయి, ప్రమాదాల కేంద్రంగా మారిందని, ఇటీవలి రోజులలో కొద్ది రోజుల్లోనే ప్రాణనష్టం సంభవించిందని తెలిపారు. ఎంపీ గారు అనంతపురం జిల్లాలో 7 కీలక రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్ర సహకారం కోరుతూ వినతిపత్రం అందజేసారు. ఈ ప్రాజెక్టుల్లో ముఖ్యంగా కర్నూల్ జిల్లా యెమ్మిగనూరు నుండి అనంతపురం జిల్లాలోని మడకశిర వరకు రహదారి అభివృద్ధి. 2. ఎన్ హెచ్544డి పొడిగింపు అనంతపురం నుండి చిత్రదుర్గ వరకు , ఎన్ హెచ్44 లో బ్లాక్‌స్పాట్ పరిష్కారం. ఎన్ హెచ్67 గుత్తి నుంచి తాడిపత్రి వరకు పూర్తి చేయడం. గుత్తి -ఆదోని-మంత్రాలయం రోడ్ అభివృద్ధి, నాయనపల్లి నుండి బతలపల్లి వరకు, ధర్మవరం వరకు రోడ్. 7. అనంతపురం ఈస్ట్ బైపాస్ ద్వారా ఎన్ హెచ్ 544డి నుండి ఎన్ హెచ్42 వరకు కనెక్టివిటీ. ఈ ప్రాజెక్టులు రైతులు, ఎం ఎస్ ఎం ఈ ఎస్, పరిశ్రమలు, ట్రాన్స్‌పోర్టు మిగతా 4 లో...

# బటన్లు నొక్కి.. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో వదిలేసిన వైసీపీ ప్రభుత్వం

**- రాయలసీమ వాసి అయిన జగన్మోహన్ రెడ్డి రాయలసీమ అభివృద్ధిని పట్టించుకోలేదు**
**- సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తాం - ప్రతి పేదవాడికి ఇంటి పట్టాతో పాటు పక్క గృహాలు నిర్మిస్తాం**
**- చాపిరి తొలి అడుగు కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి ఎమ్మెల్యే సురేంద్రబాబు**





చాపిరి బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ఇన్చార్జి మంత్రి పొలుసు పార్థసారథి , సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, జూలై 30 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పాలన ముందుకు సాగుతోందని, గత ప్రభుత్వంలో కేవలం బటన్లు నొక్కడం ద్వారా సంక్షేమ పథకాలు అంటూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారని, చంద్రబాబు నాయుడు సమర్థ పాలనతో తిరిగి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి సాగుతోందని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఐ అండ్ పి ఆర్ శాఖామంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొని ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలుసుకుంటూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీస్తూనే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారు పరిశీలించారు. ప్రజలు సమస్యలపై ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం చాపిరి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు కూడా మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ అనేక దేశాలు తిరిగి పెట్టుబడులు తీసుకువచ్చి ఒక వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ మరో వైపు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారని అన్నారు. గత ఐదేళ్ల రాయలసీమ ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రిగా ఉండి కనీసం తాగు, సాగునీరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి రాయలసీమ వాసి అయిన రాయలసీమ అభివృద్ధి ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. రాయలసీమలో స్టీల్ ఫ్యాక్టరీ ప్రారంభించకపోవడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోలేదన్నారు. గేట్ల మరమ్మత్తులు కూడా చేయించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి మిగతా 4 లో...

# దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా...ఆంధ్రాలో పి4

**- పేదరికం నిర్మూలించడమే...పి4 లక్ష్యం - పి4 కార్యక్రమంలో నాయకులు భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషం**
**- ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ పి4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని...మంత్రి సవితమ్మ పిలుపు**
**- మంత్రి సవితమ్మ పిలుపుతో 240 కుటుంబాల దత్తతకు ముందుకు వచ్చిన 15 మంది తెలుగు తమ్ముళ్లు**
**- గోరంట్ల మండలంలో తల్లిదండ్రులు లేని అనాధలను దత్తత తీసుకుంటున్నా మంత్రి హామీ**
**- జిల్లాలోని గోరంట్ల మండలం ఆదర్శం కావాలి...మంత్రి సవితమ్మ పిలుపు**






సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ , దత్తతకు ముందుకొచ్చిన నాయకులతో మంత్రి సవితమ్మ

**గోరంట్ల, జూలై 30 ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనతో పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పి4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ భాగస్వామ్యం) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, అట్టడుగున కుటుంబాలను పైకి తీసుకురావడం పి4 ప్రధాన లక్ష్యమని రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ తెలిపారు. గోరంట్ల మండల కేంద్రంలో మంత్రి సవితమ్మ అధికారులతో కలిసి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గోరంట్ల మండలంకు చెందిన పలువురు నాయకులు, వ్యాపారస్తులు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవడం చాలా సంతోషంగా వుందన్నారు.

**దత్తతకు ముందుకొచ్చిన మనసున్న మారాజులు :**

రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు మంత్రి సవితమ్మ సూచనతో గోరంట్ల మండల వ్యాప్తంగా 240 కుటుంబాలను దత్తత తీసుకునేందుకు పలువురు అధికారులు, వ్యాపారులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, నాగే నాయక్, సుబ్బారెడ్డి, మాజీ సర్పంచు నరేష్, మల్లాపల్లి మహమ్మద్, గిరిధర్‌గౌడ్, ఆగిశం నాగరాజు, పెట్రోల్ బంక్ యజమానులు బైసాని రాజేష్, శబరీష్‌లతో పాటు మండల ఎంపిడిఒ నరేంద్రకుమార్, తహశీల్దార్ మారుతిప్రసాద్‌లు మేము సైతం అంటూ పేద కుటుంబాలను దత్తత తీసుకోవడం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేకంగా అభినందిస్తున్నామని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ కొంతమంది పేదలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నప్పటికీ కొన్ని ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పి4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. మండలంలో ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ విదేశాల్లో వుండే ఎన్ఆర్ఐలు పి4 కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భాగస్వాములైన నాయకులను మంత్రి సవితమ్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సువర, డిఎస్పి నర్సింగప్ప, డిపిఒ సమత, సిఐ బోయ శేఖర్, ఎంపిడిఒ నరేంద్రకుమార్, మిగతా 3 లో...

02ATP27_02ATP27.qxd 30-07-2025 PM 10:38 Page 1



## మండలంలో పెరిగిపోతున్న అసాంఘిక కార్యకలాపాలు ..

### తమకేమీ పట్టనట్టు పోలీసులు ..
### వరుస దొంగతనాలతో భయాందోళనలో ప్రజలు ..
### ట్రాన్స్ఫార్మర్లను కూడా వదలని దొంగలు

బ్రహ్మసముద్రం జూలై 30 ప్రభాతవార్త


బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్ దృశ్యం

మండల వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలు తారస్థాయికి చేరాయి గ్రామాలలో విచ్చలవిడిగా పేకాట మద్యం మత్తులో ప్రజలు గొడవలు పడుతున్నారు మండలంలో పోలీసువ్యవస్థ నిర్వీర్యం అయిందన్న విమర్శలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి పేకాట ఆడుతూ పట్టుబడ్డ పేకాటరాయుళ్లతో లాలూచీపడి వారితో ముడుపుల రూపంలో అందుకుని వారిని వదిలేస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పోలీసులు ఆజ్యం వస్తున్నారన్న విమర్శలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి గతంలో ఒక గ్రామంలో పేకాట ఆడుతున్న వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు వారి వద్దనున్న బైకులను ముడుపులు తీసుకుని వదిలేశారన్న విమర్శలు మండల వ్యాప్తంగా బలంగా వినిపిస్తున్నాయి ఇంకో గ్రామ పేకాటరాయుళ్ల అరెస్టులో వారి వద్ద నుండి డబ్బులు తీసుకొని కేసు లేకుండా చేస్తామని చెప్పి వారిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి పేకాట ఆడిన పాపానికి పరువు పోయి డబ్బు పోయి కేసులు మీద వేసుకున్నామన్నా బాధతో పోలీసుల పైన ఎదురు తిరిగితే ఎక్కడ మరిన్ని కేసులు బనాయిస్తారు అన్న భయంతో బాధితులు మిన్నకుండిపోయారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు ఎరడికేర గ్రామంలో పని ప్రసాద్ జీవనార్థం కోసం హోటల్ కిరాణా షాప్ నిర్వహిస్తున్న అతని షాప్ లో మంగళవారం రాత్రి దొంగతనం జరిగింది వరుసగా రెండోసారి దొంగతనం జరగడం ప్రజల్లో పోలీసులపై విమర్శలకు దారితీస్తున్నాయి మండలంలోని కోనాపురం గ్రామంలో వాటర్ సోర్స్ ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి కాపర్ వైర్ ను దొంగలించిన దొంగలు పోలీస్ స్టేషన్లో సిబ్బంది లేక ప్రజలు ఇచ్చిన ఫిర్యాదును త్వరితగతిన పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు మండల పోలీసు వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు న్యాయం చేస్తారా వేచి చూడాలి.

## చైర్మన్ సరిగా లేదంటావా నీ అంతు చూస్తా

### - కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి అసభ్యకరంగా మాట్లాడాడని రెచ్చిపోయిన చైర్పర్సన్ శిల్ప
### - నిధులు పంపిణీలో చెలరేగిన వాగ్వివాదం

రాయదుర్గం జూలై 30 ప్రభాతవార్త

రాయదుర్గం మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో చైర్పర్సన్ శిల్పా కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది ఈ సందర్భంగా ఒకరు ఒకరు దూషణ పర్వం కొనసాగించి కొట్టుకునే అంతవరకు వెళ్ళింది బుధవారం రాయదుర్గం మున్సిపాలిటీ కౌన్సిల్ హాల్లో చైర్పర్సన్ శిల్ప అధ్యక్షతన సాధన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి వచ్చిన మూడు కోట్ల నిధులను అభివృద్ధి విషయంలోకొన్ని వార్డులకే పరిమితం చేశారంటూ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి గోవిందరాజులు బండి అజయ్ కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు దీంతో టీడీపీ కౌన్సిలర్లు ప్రశాంతి పద్మజ జ్యోతి సమాధానం ఎమ్మెల్యే చొరవతో మున్సిపాలిటీకి నిధులు మంజూరు అయ్యాయని అన్ని వార్డులకి సమానంగా ఇవ్వాలని మేము కోరామని పేర్కొన్నారు అయితే వైసిపి కౌన్సిలర్లు అడ్డు తగిలి ఎక్కడ ఇచ్చారు అని చైర్పర్సన్ సరిగా లేకపోవడంతోనే మాకు అన్యాయం జరిగిందని శ్రీనివాసరెడ్డి అనడంతో ఒక్కసారిగా చైర్పర్సన్ శిల్ప శ్రీనివాస్ రెడ్డి పై ఆగ్రహంతో ఊగిపోయింది శ్రీనివాస్ రెడ్డి నేమ్ బోర్డును బండకేసి కొట్టింది మహిళలపై ఇలాగ మాట్లాడతావా నీ అంత చూస్తాం అంటూ బెదిరించింది చైర్పర్సన్ సీట్ నుంచి కిందికి దిగివచ్చి ఆగ్రహంతో ఊగిపోయింది మిగతా సభ్యులందరూ చైర్మన్ ప్రవర్తన చూసి ఆశ్చర్యానికి గురయ్యారు కౌన్సిల్ సమావేశాలు పట్టణాభివృద్ధికి ఉపయోగపడలే గాని సభ్యుల స్వార్థానికి కాదని వచ్చి మంజూరైన నిధులను ప్రజల కోసం సద్వినియోగం చేయాల్సిన అవసరం ఉందని అయితే ఎవరు స్వార్థం వారికి వినియోగించుకొని కౌన్సిల్లో రస బస చేయడం ఏమిటని పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు కౌన్సిల్ ఏర్పాటే దాదాపుగా 5 సంవత్సరాలు కావస్తున్న పట్టణంలో కనీసం వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయలేకపోయిన అసమర్థకం చైర్పర్సన్ అని పలువురు పట్టణవాసులు ఎమ్మెల్యే ద్వారా వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించుకోకపోవడంతో కౌన్సిలర్లు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు కనీసం సమాధానం చెప్పలేక ఆగ్రహంతో ఊగిపోవడమేంటని పట్టణవాసులకు ప్రశ్నిస్తున్నారు దీంతోపాటు అధికారుల వ్యవహార శైలి కూడా సరిగా లేదని కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు నిధులు మంజూరు అయితే పట్టణ ప్రజలందరికీ సద్వినియోగం చేసుకునేలా ఏర్పాటు చేయలేదని కొన్ని వార్డులకే పరిమితి చేయడం ఏంటని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు ఏది ఏమైనా కౌన్సిల్ సమావేశం జరుగుతుండగా చైర్పర్సన్ శిల్ప అలా ఆగ్రహానికి ఆగ్రహానికి లోన్ కావడం చర్చనీయాంశంగా మారింది

## జీడిపల్లి కృష్ణ జలాలకు జలహారతి


జలహారతి నిర్వహిస్తున్న హెచ్ఎన్ఎస్ అధికారులు

బెలుగుప్ప, జులై 30 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో జీడిపల్లి రిజర్వాయర్‌కు మాల్యాల నుంచి కృష్ణ జలాలు రావడం వల్ల తహశీల్దారు అనిల్‌కుమార్ హెచ్ఎన్ఎస్ అధికారులు బిఇఇ రామసుబ్బయ్య ఆధ్వర్యంలో ఈ రిజర్వాయర్లకు 2075 క్యూసెక్కుల నీళ్లు రావడం వల్ల, ఈ కృష్ణా జలాలకు పూజలు నిర్వహించి జల హారతి నిర్వహించారు. ఈ రిజర్వాయర్ నిండి మరువ పారడంతో పిఏబిఆర్‌కు నీళ్లు వెళ్లాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఇ శ్రీనివాసులు, ఎస్ఈ రాజ్‌స్వరూప్‌కుమార్, ఈఈ నాగరాజు, ఏఈ పృత్యుసాగర్, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద సృష్టిపై అవగాహన కార్యక్రమం

బెలుగుప్ప, జులై 30 ప్రభాతవార్త


పోస్టర్‌ను విడుదల చేస్తున్న సుజల, సాహస కంపెనీలు

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పెద్దన్న సర్పంచు సాలిబాయి ఆధ్వర్యంలో చెత్త నుంచి సంపద సృష్టించే అవగాహన కార్యక్రమాన్ని సుజల, సాహస కంపెనీలు మూడు సంవత్సరాలలో చెత్త నుంచి సంపద సృష్టించి మండలంలో స్వచ్ఛ భారత్ కార్మికులు అభివృద్ధి దిశగా చేస్తామని సుజల కంపెని అధికారి స్టేట్ హెడ్ స్వచ్ఛ భారత్ కార్మికులకు తెలియజేశారు. అందులోభాగంగా ఈ చెత్త వల్ల తడి చెత్త పొడి చెత్త వేరు చేసి పంట పొలాల్లో ఎరువులుగా మార్చ వచ్చుని సుజల కంపెనీకి చెందిన వాలెంటీర్లు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పెద్దతిప్పయ్య, ఇఆర్‌డిఓ శివరంజన, మురళీకృష్ణ, స్వచ్ఛ భారత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### -టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాస్

చిలమత్తూరు, జూలై 30 ప్రభాతవార్త


ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేస్తున్న నాయకులు

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు బుధవారం చిలమత్తూరు మండలం సోమఘట్ట పంచాయతీ ఎస్.కొత్తపల్లి గ్రామంలో మండల కన్వీనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తూ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికి ఖచ్చితంగా సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అనంతరం గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు లక్ష్మీనరసింహులు, గోవిందప్ప, నరసింహప్ప, శివప్ప, వెంకటరాముడు, కె.బాలాజీ, బడిగి నరసింహప్ప, డీలర్ శ్రీనివాస్, బూత్ కన్వీనర్ శ్రీనివాసులు, నాగభూషణ, నాగరాజు, విశ్వనాథరెడ్డి, చంద్రమోహన్, మంజునాథ్, బాలాజీ, రామాంజి, సురేష్, గట్టు అంజి, వెంకటేష్, దినేష్, గంగాధర్, సతీష్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ లోగో వాడొచ్చా సార్

### -సివిల్ పోలీస్ లోగోపై ఎక్సైజ్ అక్షరాలు
### -వీరేమి చేసిన చర్యలు ఉండవా ?

చిలమత్తూరు, జూలై 30 ప్రభాతవార్త


సివిల్ పోలీస్ లోగోను ధరించిన ఎక్సైజ్ పోలీసు

చిలమత్తూరు మండలం కొడికొండ చెక్‌పోస్టు వద్ద ఎక్సైజ్ పోలీసులు యధేచ్ఛగా ఏపి పోలీసు లోగోలు వాడటం వివాదాస్పదంగా మారింది. సివిల్ పోలీస్‌లోగోపై ఎక్సైజ్ అని వేసుకొన్న లోగోలతో ఖాకీ డ్రస్సు ను వాడేస్తున్నారు. హైవేలో వాహనాల తనిఖీ సమయంలో ఆ లోగోని చూసిన వాహనదారులు సివిల్ పోలీసులుగా బావిస్తూ వాహనాలు ఆపుతున్నారు. కేవలం మద్యం సరఫరా అవుతుందా లేదా తనిఖీ చేయాల్సిన వారు వాహనదారులను డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలను అడగడం వివాదాస్పదమవుతోంది. తాజాగా ఓ ఆటోలో మొబైల్ సామాగ్రి అమ్మే అతన్ని వెంబడించి వాహనం ఆపి బయపెట్టి తన మొబైల్‌కు స్క్రీన్ గార్డ్ చేయించుకున్నారన్న ఆరోపణలు వున్నాయి. ఏది ఏమైనా సివిల్ పోలీసుల లోగోను ఎక్సైజ్ కానిస్టేబుల్ వాడటం దానినిచూసి ప్రజలు సివిల్‌పోలీసులు అనుకోవడం సర్వసాధారణం అయిపోయింది. అయితే ఈ లోగో అధికారికమా ? లేక అనధికారికమా ? అన్నది ఎక్సైజ్ శాఖ ఉన్నత స్థాయి అధికారులు స్పష్టం చేయాల్సి వుంది. అలాగే జిల్లా ఎస్పి చొరవ తీసుకొని అక్రమంగా వాహనాలను ఆపే అర్హత లేకున్న డాక్యుమెంట్ల పేరిట బెదిరించి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన వుంది.

## లేపాక్షి జవహర్ నవోదయలో ముగిసిన సైన్స్‌ఫెయిర్

లేపాక్షి, జూలై 30 ప్రభాతవార్త


సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్న దృశ్యాలు



లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో గత రెండు రోజుల పాటు జరిగిన సైన్స్ ఫెయిర్ బుధవారం ముగిసింది. బీజాపూర్ క్లస్టర్ కింద వచ్చే 18 నవోదయ విద్యాలయాల సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నవోదయ విద్యాలయ సమితి అసిస్టెంట్ కమీషనర్ సూర్యప్రకాశరావు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ నుండి నాలుగు విద్యాలయాలు, కర్ణాటక నుండి 14 విద్యాలయాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి విద్యాలయం నుండి ఏడు మంది విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిట్ బ్యూటీలను ప్రదర్శించారు. ఎగ్జిబిషన్‌కు అధిక సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను బెంగళూరు అర్బన్ నవోదయ విద్యార్థులు ప్రదర్శించారు. ట్రాన్స్‌పోర్ట్ కమ్యూనికేషన్ అవార్డు లభించింది. బుధవారం సాయంత్రం లేపాక్షి నవోదయ ప్రిన్సిపాల్ నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకరించండి

### ఎంఎల్ఎ కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి


ఎంఎల్ఎ కు వినతి పత్రం అందిస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు

గుడిబండ జూలై 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని మడకశిర ఎమ్మెల్యే తిరుపతి తిరుమల దేవస్థానం పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తిల ను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పిఎన్ మంజునాథ్,శ్రీరామప్ప, పూజారినాగరాజు,ఎల్.కె. నవీన్, కుమార్, నరసింహమూర్తి, క్రిష్ణమూర్తి, జి కుమార్ తదితరులు కోరారు.మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో బుధవారం వారుఎమ్మెల్యేనుకలిసి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ప్రయత్నిస్తుండగా ఆర్టీసీ జిల్లా ఉన్నతాధికారులు వచ్చి అభ్యంతరం వ్యక్తం చేసి విగ్రహ ఏర్పాటుకు ఆటంకం కలిగించాలని చూస్తున్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమాల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు జిల్లా ఆర్టీసీ ఉన్నతాధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి గుడిబండ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఉన్నటువంటి సమస్యలను గుడిబండ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో చర్చించి రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపినట్లు మండల ఎంఆర్పిఎస్ నాయకులు తెలిపారు.

## కంబదూరులో మంత్రికి ఘన స్వాగతం


మంత్రి పార్థసారథికి స్వాగతం పలు కూటమినేతలు

కంబదూరు, జూలై 30, ప్రభాతవార్త


మంత్రికి పుష్పగుచ్చం ఇస్తున్న హౌసింగ్ పీడీ, ఐఅండ్‌పిఆర్ అధికారులు

కళ్యాణదుర్గం నియోజకవర్గ పర్యటనకు వెళుతున్న ఏపీ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కి కంబదూరు సమీపంలోని కర్ణాటక సరిహద్దు వద్ద బుధవారం కూటమినేతలు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండలంలోని అభివృద్ధి పనుల గూర్చి మంత్రి నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత ఎమ్మెల్యే మేనల్లుడు ధర్మ తేజ, టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి , మాజీ సర్పంచులు శ్రీరాములు, వెంకటేశులు, మండల కన్వీనర్ శివన్న, ఆవుల తిప్పేస్వామి, సురేంద్ర , నాగరాజు, మాజీ వైస్ సర్పంచ్ షఫీ, హౌసింగ్ పీడీ శైలజ, ఐ అండ్ పి ఆర్ డీ ఐ పీఆర్ఓ బాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్‌కు రహదారి కల్పించండి


మార్కెట్ యార్డ్ కు దారిని పరిశీలిస్తున్న అధ్యక్షులు హనుమత్ రెడ్డి

కనేకల్ జూలై 30 ప్రభాతవార్త

రహదారిలేక వృధాగా పడిపోయిన మార్కెట్ యార్డ్.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా, మార్కెట్ యార్డ్ పాలక కార్యదర్శి సిబ్బంది మరియు అధికారులు అందరూ కలిసి మార్కెట్ యార్డ్ దారి కోసం సతమతమవుతుండగా ఆ చోట పూర్తిగా ముళ్ళు కంపలతో నిండి ఉన్నది, ఆ చోటును చూసి ఏమీ చేయలేక ఇదివరకు ప్రభుత్వం అలానే వదిలేసింది, తెలుగుదేశం నాయకులు మార్కెట్ యార్డు దారి కోసం అన్వేషించి చివరకు అధికారులతో సంభాషించి మార్కెట్ యార్డ్ సిబ్బంది వారు దాని ఏర్పాటు కోసం జెసిపిని పిలిపించి అక్కడ దారికి అడ్డంగా ఉన్న ముళ్ళకంపలను తొలగిస్తుండగా ఒక వ్యక్తి ఆ స్థలం తనదని ఆ ప్లాట్ లో పెన్షన్ వేశారు అని ,అతని స్థలంలో రావడానికి ఎవరికి హక్కు లేదని చెప్పారు, దానితో అధికారులు నాయకులు కొద్దిసేపు సంభాషించగా అనంతరం నాయకులు ఎమ్మార్వో డిపార్ట్మెంట్ను ,పంచాయతీ సిబ్బందిని పిలిపించి ఆ స్థలం ఈ పెన్షన్ వేసిన స్థలం గురించి ఆరతియగా అధికారులు నాయకులు అందరు కలిసి ఆ స్థలం పైన ఉన్న వారి స్థలం ప్లాన్ ఎవిడెన్స్ గురించి తెలుసుకోగా మరియు అక్కడ ఉన్న ఇంకా కొంతమంది దగ్గర స్థలాలు మరియు వారి దగ్గర ఎవిడెన్స్ పూర్తి వివరాలు తెలుసుకొని సంభాషించి పూర్తి సహకారంతో అధికారులు వారి దగ్గర మాట్లాడి ఆ దారి పైన నిగ్గుతేల్చాలని, మార్కెట్ యార్డ్ కు దారి ఏర్పాటు చేయాలని, తొందరలోనే ఈ దారి పైన పూర్తి సమాచారం కావాలని మార్కెట్ యాడ్ దారికి సుగమనం చేయాలని అధికారులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, తెలుగుదేశం క్లస్టర్ ఆనందరాజులు, మండల కన్వీనర్ లాలేప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా,బి.టి రమేష్ ,కవిటి మాబు మరియు వీఆర్ఓ పవన్ కుమార్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్ఐ గా బాధ్యతలను స్వీకరించిన సందీప్.


ఆర్ఐ సందీప్.

కనేకల్లు జూలై 30 ప్రభాతవార్త

కనేకల్ పట్టణం నందు గత కొన్ని నెలలుగా ఆర్ఐ స్థానం ఖాళీగా ఉన్నందున ఆర్ఐ ఇన్చార్జి చంద్రశేఖర్ కొన్ని రోజులు సేవలందించారు. వారు రాయదుర్గం బదిలీ కాగా వారి స్థానంలోన గుత్తి నుండి వచ్చిన సందీప్ ఆర్ఐ బుధవారం పదవి బాధ్యతలను స్వీకరించారు నూతన ఆర్ ఐ కి రెవిన్యూ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

## బిసలమానేపల్లిలో శ్రీసీతారాముల విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాలు

లేపాక్షి, జూలై 30 ప్రభాతవార్త

మండలంలోని బిసలమానేపల్లి గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శ్రీసీతారాముల విగ్రహప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 7 గంటలకు గణపతిపూజతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. విగ్రహాలను ధాన్యాది వాసంలో వుంచారు. ఈ సందర్భంగా మూర్తి హోమం, శాంతి హోమాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు సునీల్‌శర్మ, వెంకటరామశాస్త్రిల ఆధ్వర్యంలో జరిగాయి. గురువారం ఉదయం 4 గంటలకు విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా శ్రీ సత్యసాయి రథోత్సవ కార్యక్రమం

బెలుగుప్ప, జులై 30 ప్రభాతవార్త


పుర వీధుల గుండా రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో ఘనంగా శ్రీ భగవాన్ సత్యసాయి బాబా రథోత్సవంలో భాగంగా కళ్యాణదుర్గం నుంచి బెలుగుప్పకు జిల్లా అధ్యక్షులు రామ చంద్రమూర్తి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి బాబా రథోత్సవంలో మారమ్మ దేవాలయం నుంచి బెలుగుప్ప సత్యసాయి సేవా సమితి దేవాలయం వరకు రథోత్సవంతో, భజనలతో కోలాటంతో పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. సత్యసేవా మందిరంలో వచ్చిన భక్తాదులకు మంగళహారతులు ఇచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. అందులో భాగంగా వాసవి కళ్యాణ మండపంలో వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీభగవాన్ సత్యసాయి ఆధ్యాత్మిక శ్లోకాలను తెలియజేశారు. స్వచ్ఛ భారత్ కార్మికులు 10 మందికి వస్త్రదానం నిర్వహించారు. బెలుగుప్ప మండల కన్వీనర్ సాయిరామ్, శ్రీనివాసరెడ్డి, ఓంప్రకాష్, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు నుండి ఉరవకొండ మీదుగా టుంకూరుకు రైలు మార్గం ఏర్పాటు చేయండి

### -బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్‌కు బీజేపీ నాయకుల వినతి

ఉరవకొండ, జూలై 30 ప్రభాతవార్త


బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

గుంతకల్లు నుండి ఉరవకొండ మీదుగా రైలు మార్గం ఏర్పాటుకు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్‌కు బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ కేశవనాయక్ కోరారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడానికి గాను రాష్ట్ర అధ్యక్షులు బుధవారం జిల్లా కేంద్రానికి విచ్చేయగా ఆయన బీజేపీ సీనియర్ నాయకులు కె.లాలెప్ప, వీరాంజినేయులు, దాసరి రాంమూర్తి, సుగాలి గోపాల్‌నాయక్, ఆశావాది రవికుమార్‌తో కలిసి ఈ మేరకు వినతిప త్రం అందించారు. ఈ సందర్భంగా మూడ్ కేశవనాయక్ మాట్లాడుతూ రైల్వే డివిజినల్ కేంద్రమైన గుంతకల్లు నుండి ఉరవకొండ మీదుగా కర్నాటక రాష్ట్రంలోని టుంకూరుకు కళ్యాణదుర్గం, మడకశిర, కర్నాటకలోని మధుగిరి, కొరటగిరి, పావుగడ ప్రాంతాలను కలుపుతూ బ్రాడ్‌గేజ్ రైలు మార్గం ఏర్పాటుకు 1933లో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. అయితే సదరు ప్రతిపాదన ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదన్నారు. ఈ రైలు మార్గం ఏర్పాటు చేయడంవల్ల ఆంధ్ర, కర్నాటక ప్రాంతాల్లోని కొన్ని వందల గ్రామాలకు ప్రయోజనం చేకూరుతుందని వేలాది మంది ప్రజలు, రైతులు, వ్యాపారస్థులు, విద్యార్థులు, నిరుద్యోగులకు, దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ రైలు మార్గం ఏర్పాటు గూర్చి 2001-18 మధ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర రైల్వే మంత్రులకు అనేకమార్లు విన్నవించడం జరిగిందన్నారు. జిల్లాకు చెందిన పార్లమెంటు సభ్యులు, మంత్రులు, ఎమ్మెల్యేలు గుంతకల్లు నుంచి ఉరవకొండ మీదుగా టుంకూరుకు రైలు మార్గం ఏర్పాటుకు కృషి చేయాలని ఈ సందర్భంగా మూడ్ కేశవనాయక్ కోరారు.

## కంబదూరు ఎస్ఐగా లోకేశ్ బాధ్యతల స్వీకరణ

కంబదూరు, జూలై 30, ప్రభాతవార్త


ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

కంబదూరు పోలీస్ స్టేషన్లో నూతన ఎస్ఐగా లోకేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎస్ఐగా పనిచేసిన ప్రవీణ్ కుమార్ అనంతపురానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ లోకేశ్ మాట్లాడుతూ.. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సహకారంతో శాంతి భద్రతలను పరిరక్షిస్తామని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సైకి ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుత్తి కోటలో అక్రమ నిర్మాణాలు

### -నిర్లక్ష్యంగా ఉన్న అధికారులు

గుత్తి, జూలై 30 ప్రభాతవార్త


అక్రమంగా నిర్మాణం చేపట్టిన దృశ్యం


పురావస్తు కార్యాలయం పక్కన నిర్మాణం దృశ్యం

గుత్తి పట్టణంలోని కోట ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా పలువురు అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు మరియు పురావస్తు శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. చారిత్రకంగా ప్రసిద్ధిగాంచిన గుత్తి కోటను పురావస్తు శాఖ గుర్తించి అక్కడ 300 మీటర్ల పరిధిలో నిర్మాణాలను చేపట్టరాదని నిబంధన విధించింది. అయితే ఆ నిబంధనలను తుంగలో తొక్కి కొంతమంది అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పురావస్తు శాఖ కార్యాలయం పక్కనే ఒకరు ప్రహరీని కోటకు వెళ్లే రహదారి పక్కనే నిర్మిస్తున్నా స్పందన లేదు. అదేవిధంగా మరొకరు కాలువను ఆక్రమించి నిర్మాణం చేస్తున్నప్పటికీ మున్సిపల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. ఒకవైపు పురాతన రామస్వామి దేవాలయాన్ని పునరుద్ధరణకై ప్రభుత్వం 1.50 కోట్లు కేటాయించింది. అయితే ఆ కార్యక్రమాలను చేపట్టేందుకు పురావస్తు శాఖ ఇప్పటిదాకా అనుమతులు ఇవ్వలేదు. దేవాదాయ ధర్మాదాయ శాఖ చేస్తున్న అభివృద్ధికి పురావస్తు శాఖ అధికారులు తమ సహకారం అందించకపోగా అనధికారిక నిర్మాణాలకు ప్రోత్సాహాలిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై కమీషనర్ జబ్బార్‌మియాను సంప్రదించగా ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశామని త్వరలో తగు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా పురావస్తు శాఖ ఎంటిఎస్ షారుణ్ సత్యాను వివరణ కోరగా తమ ఉన్నతాధికారి కన్జర్వేషన్ అసిస్టెంట్ యోగేష్ మౌఖికంగా అనుమతి ఇచ్చారని తెలిపారు.

## జర్నలిస్ట్ కాలనీకి తాగునీటి సౌకర్యం కల్పించండి

### -మంత్రి సవితమ్మకు వినతిపత్రం అందచేసిన జర్నలిస్టులు

గోరంట్ల, జూలై 30 ప్రభాతవార్త


మంత్రికి వినతిపత్రం అందచేస్తున్న జర్నలిస్టులు

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వుంటూ ప్రజా సమస్యల కోసం పరితపిస్తున్న జర్నలిస్టులకు గ్రామపంచాయతీ అధికారులు గత కొన్నేళ్లుగా తాగునీటి సౌకర్యం కల్పించకపోవడంతో పాటు కాలయాపన చేస్తుండటంతో గోరంట్ల మండలంలోని జర్నలిస్టులు పి4 కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర బిసి సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్.సవితమ్మకు బుధవారం వినతిపత్రం అందచేశారు, గోరంట్ల పట్టణంలోని మండల కాంప్లెక్స్ సమీపంలో గతంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయడంతో కొంతమంది జర్నలిస్టులు ఇళ్లు కట్టుకొని అక్కడే కాపురం వుంటున్నారని అయితే గత నాలుగేళ్లుగా వుంటున్న వారికి గ్రామపంచాయతీ నుండి పైపులైన్ ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పించాల్సిన పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే జర్నలిస్టులకు మనం నీళ్లు ఇవ్వకపోతే ఎలా అని సర్పంచు సరోజ నాగేనాయక్‌ను పిలిచి వెంటనే పైపులైన్ ఏర్పాటు చేసి మంచినీటి సౌకర్యం కల్పించాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

## - బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవన్‌కి వినతిపత్రం అందజేసిన ఆపస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జులై 30 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ మెమో 57ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అర్హత గల ఉద్యోగ, ఉపాధ్యాయులకు వర్తింప చేసి, వారికి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరి ంచాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవన్‌కి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘము (ఆపస్) అనంతపురం జిల్లా శాఖ తరుపున బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన పెన్షన్ విధానం అమలు తేది (01.09.2004)కి ముందే నోటిఫికేషన్ వెలువడి, పరిపాలన, ఇతరత్రా కారణాల వలన సిపిఎస్ అమలు తేది 01.09.2004 తరువాత విధులలో చేరిన ఉద్యోగ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం వెలువరించిన మెమో 57ను అమలు చేయాలని కోరడమైనది. తెలంగాణ హై కోర్టు కూడా డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత ఫించను వర్తింప చేయమని ఆదేశించింది. ఉమ్మడి నోటిఫికేషన్ కావున మనకు కూడా వర్తిస్తుంది. ఇప్పటికే భారత దేశంలోని సుమారు 16 రాష్ట్రాలలోని ప్రభుత్వ ఉద్యోగులకు (గోవా, కర్నాటక, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, ఛత్తీస్ ఘడ్, ఢిల్లీ, గుజరాత్, మధ్య ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఒడిస్సా, అస్సాం మొదలుగునవి) కేంద్ర ప్రభు త్వం వెలువరించిన మెమో 57ను అమలు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరి ంచినట్లు వారు తెలిపారు. మాధవన్ మాటా ్లడుతూ.. మీ సమస్య మా దృష్టి లో ఉన్నది. ఖచ్చితంగా మీకు న్యాయం జరుగుతుంది. ప్రభుత్వం కూడా ఆలోచన చేస్తున్నదని చెప్పినట్లు వారు తెలియజేశారు. మీ సమస్య పరిష్కా రం కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి ప్రత్యే కంగా చొరవ తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం( ఆపస్) రాష్ట్ర గౌరవ సలహాదారులు వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, పిఎస్‌పి నాయుడు, జిల్లా నాయకులు వరదరాజులు, నాగభూషణం, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవన్‌కి వినతిపత్రం అందజేస్తున్న ఆపస్ నేతలు

# తిమ్మాపురం పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

కూడేరు, జులై 30 ప్రభాతవార్త

మండలంలోని తిమ్మాపురం గ్రామ రైతు సేవా కేంద్రం పరిధిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతు సర్వ మంగళమ్మ వేరుశెనగ పొలమును పరిశీలించడం జరిగింది. వేరుశనగ రైతులు అందరూ పూత దశలో ఉన్నప్పుడు జిప్సం ఉపయోగించడం వలన కలుగు ప్రయోజనాలను రైతులకు వివరించారు. 2025 సంవత్సరమునకు సంబంధించి వ్యవసాయ పనిముట్లకు సంబంధి ంచి సబ్సిడీ వివరాలను ఆగస్టు నెలలో ప్రభుత్వం వారు ప్రకటించడం జరుగుతుందన్నారు. కావున రైతులకు అప్పుడు తెలియజేస్తామని రైతులకు చెప్పారు. వ్యవసాయ యాంత్రీ కరణలో భాగంగా డ్రోన్ 80 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందజేయడం జరుగుతుంది కావున అర్హత ఉన్న, ఆసక్తి గల రైతులు నమోదు చేసుకోవచ్చని తెలియపరి చారు. ప్రస్తుతం వేరుశనగ, ఆముదం, కంది పంటలు వేయగా మిగిలిపోయిన విస్తీర్ణంనకు సంబంధించి ప్రత్యామ్నా య విత్తనం కొరకుపై అధికారులకు నివేదిక పంపించామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్, వ్యవసాయ విస్తరణ అధికారి రాఘవేంద్ర, రైతు సేవ కేంద్రం సిబ్బంది అగ్రికల్చర్ అసిస్టెంట్స్ ఆర్ది రాజకుమార్, జయప్రకాశ్ నారాయణ, స్థానిక రైతులైన వెంకటప్ప, తరిగోపాల్ నాయుడు, తిరుపాల్ నాయుడు, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపురం పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



: రైతు పొలంలో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

# రాయలసీమ ప్రాజెక్టులపై చంద్రబాబుది కపట నాటకం

## - పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తే రాయలసీమ సశ్యశామలం - మాజీ మంత్రి సాకే శైలజానాథ్

అనంతపురం సిటీ, జులై 30 ప్రభాతవార్త

రాయలసీమ ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కపట నాటకం ఆడుతూ మొసలి కన్నీరు కారుస్తున్నారని, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాయలసీమలో పెండింగ్ లోఉన్న నాలుగు ప్రాజెక్టులకు రూ.700 నుంచి 800 కోట్లు ఖర్చు చేస్తే ఆ ప్రాజెక్టులు పూర్తి అవుతాయన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి అయితే రాయలసీమలో 10 లక్షలపైగా ఎకరాల భూమికి సాగునీరు అంది సశ్యశ్యామలం అవుతా యన్నారు. అయితే ఈ ప్రాజెక్టులకు నిధులు ఖర్చు చేస్తే వారికి లాభం రాదన్న రీతిలో నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర విభజన అంశంలో భాగంగా కేంద్రమే పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ తన స్వలాభం కోసం చంద్రబాబు తాను తీసుకుని నేటికీ పూర్తి కాకపోవడానికి కారకుడయ్యారన్నారు. అంతేకాకుండా కేంద్రంలో భాగస్వామ్యంగా ఉన్నప్పటికీ పోలవరం ఎత్తు తగ్గిస్తున్నా దానిని ఆపే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. చంద్రబాబు నాయుడు బెనకచర్ల ప్రాజెక్టును కొత్తగా తెరపైకి తీసుకొచ్చారని, ఆ ప్రాజెక్టు అంటే భయం, అభద్రత భా వం రైతాంగంలో వ్యక్తమవు తోందన్నారు. పోలవరం ప్రాజె క్టును యదాతథ స్థితిలో పూర్తి చేసి నికర జలాలను రాయల సీమకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి అధ్యక్షులు మాధవ్ రాయలసీమకు అన్యాయం జరిగిందని బాధపడు తున్నారని జనాభా ప్రాతిపదికన కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో కేటాయించాలని సూచించారు. శ్రీబాగ్ ఒడంబడిక నిలిచినఅధ్యాయం కాదని శ్రీబాగ్ ఒప్పం దాన్ని అమలు చేస్తే రాయలసీమకు న్యాయం చేయవచ్చని ఆయన సూచించారు. విలేకర్ల సమావే శంలో జడ్పిటిసి నీలం భాస్కర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి శైలజానాథ్

# స్కూల్ అసిస్టెంట్లకు ఎంఈఓ। అదనపు బాధ్యతలు

## - ఉత్తర్వు జారీ చేసిన విద్యాశాఖ ఆర్జేడీ శామ్యూల్

అనంతపురం న్యూటౌన్ ,జులై 30 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న ఎంఈఓ 1 పోస్టులను స్కూల్ అసిస్టెంట్లకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ పాఠశాల విద్యాశాఖ కడప ఆర్జేడీ కె.శామ్యూల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కుందుర్పి ఎంఈఓ 1 గా రాయదుర్గం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం శంకరన్న, డీ హీరేహాల్ ఎంఈఓ 1గా గుంతకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ వేణుగోపాల రావు, కంబదూరు ఎంఈఓ 1గా అనంతపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్: 2 లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఉమాపతి, గుమ్మగట్ట ఎంఈఓ 1గా కళ్యాణదుర్గం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ సోమశేఖర్, పెనుకొండ ఎంఈఓ1 గా పెనుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాఘవయ్య, ముదిగుబ్బ ఎంఈఓ1 గా తనకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ వెంకట చలపతి, రామగిరి ఎంఈఓ1 గా ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ వెంకటేశ్వర ప్రకాష్ , చిలమత్తూరు ఎంఈఓ1 గా పెనుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ హనుమంతురెడ్డి , రొద్దం ఎంఈఓ1 గా మడకశిర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ అరవింద కుమార్ , కొత్తచెరువు ఎంఈఓ1 గా ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ సోమశేఖర్ నాయుడు , ఆగలి ఎంఈఓ1 గా కదిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్స్ అసిస్టెంట్ కృష్ణమూర్తి రాజు , గుడిబండ ఎంఈఓ1 గా పెనుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ప్రసాద్ రెడ్డి, అమరాపురం ఎంఈఓ1 గా పెనుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ సత్యనారాయణ లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. నూతన ఎంఈఓ 1 లు త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు.

# చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రానికి పెట్టుబడులు

## - టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ

శింగనమల, జులై 30 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పదవీ బాధ్యతలు స్వీకరించాక రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు వస్తున్నాయని, విదేశీ పెట్టుబడుల వల్ల పరిశ్రమలతో స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గుమ్మేపల్లిలో నిర్వహించిన పత్రికా సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణ మూర్తి, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, టిడిపి సీని యర్ నాయకులు గోరంట్ల మారుతినాయుడులు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ శైలజానాథ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటనకు వెళ్తే ఆయనను విమర్శించడాన్ని తప్పు బట్టారు. చంద్రబాబు పర్యటనతో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయాన్నరు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్దిని చూసి ఓర్వలేకనే ఇసుక ఉపాధి హామీపై రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఇకనైనా విమర్శలు చేసే ముందు తెలుసుకుని చేయాలని వారు అన్నారు. ఈ పత్రికా సమావేశం లో మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమో హన్, కోయగూర పెద్దన్న, దండు విజయ్‌కుమార్, ఖాదర్ వలి, గురుగుంట్ల నారాయణ స్వామి, కల్లుమడి శేఖర్ తదిత రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నేతలు

# రైతు పాత అప్పులకు సంక్షేమ ఫలాలు జమా చేసుకోవద్దండి

## - జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, జులై 30 ప్రభాతవార్త

.రైతుల పాత అప్పులకు ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు సంక్షేమ ఫలాలను జమా చేయవద్దని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై గార్లదిన్నె మండలం, కల్లూరు స్టేట్ బ్యాంకు మేనేజర్ అంజిబాబుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వన్ టైమ్ సెటిల్ మెంట్, బకాయిలు, రైతులు కట్టాల్సిన పర్సెంటేజ్, ఆర్‌బిఐ గైడ్‌లైన్స్‌ను బ్యాంకు నోటీసు బోర్డులో ఉంచాలని చాలా మంది రైతులు కౌలు రైతులు పేద లబ్దిదారులుగా ఉన్నారని, గత ఐదారు సంవత్సరాలుగా వర్షాలు లేక చాలా మంది రైతులు పంటలు సాగు చేసిన ష్టపోయారని, కావున ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం, విద్యార్థుల ఫీజురీయింబర్స్ మెంట్ ఉపాధి కూలీల నగదును పాతబకాయిల పేరుతో బ్యాంకుల్లో బదిలీ ప్రక్రియ ఆపాలని, వన్‌టైం సెటిల్‌మెంట్ చేసిన రైతులకు తక్షణమే స్కేకల్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. బంగారు రుణాలు వడ్డీ మాత్రమే కట్టించుకుని రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె సిపిఐ మండల కార్యదర్శి రాముడు, సహాయ కార్యదర్శి రామకృష్ణ, రైతు సంఘం నాయకులు నల్లప్ప, శంకర, నారాయణస్వామి, ముత్యాలు, సురేష్, ఆదెన్న, రైతులు పాల్గొన్నారు.



బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నేతలు

# బాబు హామీలన్నీ గాలి మూటలే

అనంతపురం రూరల్, జులై 30 ప్రభాతవార్త :

రాప్తాడులో రౌడీ రాజ్యాంగాన్ని అంతమొందించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమంలో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీ శ్రేణులు..! తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అన్ని గాలి మూటలేనని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ మండిపడ్డారు. "చెప్పిన హామీలు చెప్పకుండా మోసం చేయడం చంద్రబాబు నైజం" అని ఆయన విమర్శించారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో పరిటాల కుటుంబ సభ్యులు, వారి బంధువులు దేవర దున్నపోతుల్లా దండయాత్రలు సాగించారని ఆయన ఆరోపించారు. పందికొక్కుల్లా దోచుకునేందుకు వాళ్ల నాయన గంటామద్దతుతో ప్రవర్తించారని పేర్కొన్నారు.అక్రమ కేసులకు భయపడేదిలేదు. చట్టపరంగా ముందుకెళ్తాం. రాప్తాడులో రౌడీ రాజ్యాంగాన్ని అంతమొందించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయిఅని ఆయనస్పష్టంచేశారు.చంద్రబాబు నాయడు పై మోసం గ్యారంటీ అంటూ నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, వైస్ ఎం పీ పీ లు, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయలసీమ అభివృద్ధికి బిజెపి కృషి చేస్తోంది

## - బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్

అనంతపురం, జులై 30 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ అభివృద్ధికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కృషి చేస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ.. రాయలసీమ సమస్యలపై 2007లో చేసిన తీర్మాణాన్ని అమలు చేసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసేలా కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. జిల్లాలో హార్టికల్చర్ హబ్‌తోపాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేసే దిశగా బిజెపి కృషి చేస్తుందని పేర్కొన్నారు. హార్టికల్చర్ హబ్ అభివృద్ధిలో భాగంగా దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా కిసాన్ రైలును అనంతపురం నుంచి ప్రారంభించారని గుర్తు చేశారు. అనంతపురంలో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ రావడం శుభ పరిణామం అని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమతో పాటు టమోటా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కూడా త్వరలో రాయలసీమకు రాబోతోందని ఆయన పేర్కొన్నారు. పాడి పరిశ్రమలు కొంత మంది శాసిస్తు ఒడటం వల్లే పాడి రైతులకు మంచి రేటు రావడం లేదని ఆయన అభిప్రాయ పడ్డారు. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకై రుణాలను అందించేందుకు కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో పెను కొండ, కళ్యాణదుర్గంతోపాటు అనేక చారిత్రాత్మక కోటలు, దేవాలయాలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేసి జిల్లా సాంస్కృతిక వైభవాన్నిప్రపంచానికి చాటి చెప్పే దిశగా కేంద్రంతో చర్చించనున్న ట్లు పేర్కొన్నారు. ప్రజల ఆలోచన విధానాలను తెలుసుకుం టున్నామని వారి ఆలోచన విధా నాలకు అనుగుణంగా పథకాలను తీసుకురానున్నామన్నారు. కేంద్రంలో ఎన్డీయే అధికారంలో వచ్చిన తర్వాత అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయని, ప్రతి ఇంటి తలుపు తట్టి కేంద్రం అందించిన పథకాలను, అభివృద్ధిని వివరిస్తామని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆయా కార్యక్రమాలలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, పార్టీ సీనియర్‌నేతలు సందిరెడ్డి శ్రీనివాసులు, చిరంజీవిరెడ్డి, కాపు రామచం ద్రారెడ్డి, లలిత్‌కుమార్, రత్నమ య్య వెంకటేశ్వర్‌రెడ్డిలతోపాటు పలువురు పార్టీ ముఖ్యనేతలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



పార్టీ శ్రేణుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



పెళ్లి కూతురుకి కానుకను అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



బండారు శ్రావణిశ్రీకి స్వాగతం పలుకుతున్న దేగల కుటుంబ సభ్యులు

శింగనమల, జులై 30 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి కుమార్తె వివాహ కార్యక్రమానికి బుధవారం మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామానికి పెళ్లి ముహూర్తం సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరై పెళ్లి కూతురికి శుభాకాంక్షలు తెలిపి, కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, దేగల లలితమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, టిడిపి సీనియర్ నాయకులు గోరంట్ల మారుతినాయుడు, తరిమెల పెద్దిరెడ్డి, మాసుల్ చంద్రమోహన్, దేగల శ్రీనివాసులు, దేగల కిరణ్, కోయగూర పెద్దన్న, దండు విజయ్‌కుమార్, ఖాదర్‌వలి, గురుగుంట్ల నారాయణస్వామి, సుదర్శన్‌నాయక్, కల్లుమడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా టిప్పర్లను సీజ్ చేసన ఆర్డిఓ కేశవనాయుడు

శింగనమల, జులై 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామ సమీపం పెన్నానది నుంచి మంగళవారం రాత్రి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను అనంతపురం ఆర్డిఓ కేశవనాయుడు దాడులు నిర్వహించి ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను సీజ్ చేసి గార్లదిన్నె పోలీసులకు తరలించారు. అనంతరం ఆర్డిఓ కేశవనాయుడు మాట్లాడుతూ.. శింగనమల తహశీల్దారు శేషారెడ్డి ఆధ్వర్యంలో అర్ధరాత్రి పెన్నానదిలో తనిఖీలు నిర్వహిస్తుండగా తరిమెల సమీపం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలపై దాడులు నిర్వహించి సీజ్ చేసినట్లు తెలిపారు.



టిప్పర్లను సీజ్ చేస్తున్న అధికారులు

## అనంత రూరల్ మహిళా విభాగం కన్వీనర్ గా బోయ అనిత

అనంతపురం రూరల్, జులై 30 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం2 వైసీపీ మహిళా కన్వీనర్ గా ఆలమూరు గ్రామానికి చెందిన బోయ అనితను ఎంపిక చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ అనంత రూరల్ మండలం మహిళా విభాగం మండల కన్వీనర్ గా నన్ను ఎంపిక చేసినందుకు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, నియోజవర్గ, రూరల్ మండలం వైఎస్‌ఆర్సి పి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుందన్నాసారు. వైసీపీ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని ఆమె తెలియజేశారు.



బోయ అనిత

## బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమానికి తరలి వెళ్లిన వైఎస్‌ఆర్సిపి శ్రేణులు.

అనంతపురం రూరల్, జులై 30 ప్రభాతవార్త :

రాప్తాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన టీవీ టవర్ సమీపంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ, అదే విధంగా పార్టీ శ్రేణులతో నిర్వహించిన విస్తృత సాయి సమావేశ కార్యక్రమానికి అనంత రూరల్ మండ లం రాచనపల్లి పంచాయతీ నుంచి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్, రాప్తాడు నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు ఉట్టి బాలకృష్ణ, వైఎస్ఆర్‌సిపి నాయకుడు భానుకోట శివ ఆధ్వర్యంలో పంచాయతీలోని వైఎస్ఆ ర్సిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజయం విజయవంతం చేయడం జరిగింది.



బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి తరలి వెళ్లిన వైఎస్‌ఆర్సిపి నాయకులు.

## ఆర్యవైశ్య మణిమకుటం ఢిల్లీ సీఎం రేఖ గుప్త

### - ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు దూపకుంట్ల శబరి వరప్రసాద్

అనంతపురం కల్చరల్, జులై 30 ప్రభాతవార్త

ఆర్యవైశ్య తొలి మహిళా ముఖ్యమంత్రిగా ఎన్నికై రాష్ట్ర ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపిస్తూ సీఎం రేఖ గుప్తా అద్భుతమైన పాలన అందిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన అధ్యక్షులు దూపకుంట్ల శబరి వరప్రసాద్ అన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా సేవలను కొనియాడుతూ.. ఆమెను ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శబరి వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి అత్తులూరి కృష్ణ కిరణ్, ఆంధ్రప్రదేశ్ బిజెపి యువమోర్చా అధ్యక్షులు మిట్ట వంశిలు ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్యుల మణిమకుటం రేఖ గుప్త అని.. ఆమె స్ఫూర్తితో ఆర్యవైశ్య మహిళలు రాజకీయరంగంలో కూడా రాణించాలని శబరి వరప్రసాద్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన సంఘం 26 జిల్లాల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.



ఢిల్లీ సీఎం రేఖ గుప్తను సన్మానిస్తున్న ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు దూపకుంట్ల శబరి వరప్రసాద్

## బిజెపి సమావేశానికి భారీగా తరలి వెళ్లిన నాయకులు

కూడేరు, జులై 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని భారతీయ జనతా పార్టీ కూడేరు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం లలితకళ పరిషత్‌లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయడంతో అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కొంకొండ్ల రాజేష్ ఆదేశాల మేరకు భారీగా మండల వ్యాప్తంగా భాజపా కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు ఎం.నాగరాజు, ప్రధాన కార్యదర్శి భూపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొర్రకోడు రామాంజనేయులు, మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు నారాయణపురం రామాంజనేయులు పాల్గొన్నారు.

## టూవీలర్లకు సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరిగితే చర్యలు తప్పవుజిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్ జులై 30 ప్రభాతవార్త

అనంతపురంలో టూవీలర్లకు సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్న వారిపై జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఉక్కుపాదం మోపారు. అనంతపురం నగర పోలీసులు స్వాధీనం చేసుకున్న 150 టూవీలర్ల సైలెన్సర్లు, 300 ఆటోల హార్న్ లను స్థానిక క్లాక్ టవర్ సమీపంలో బుధవారం రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేయించారు. మోటారు వాహనాల చట్టం నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలకు కంపెనీ సైలెన్సర్లు కాకుండా వాటి స్థానంలో భారీ శబ్దం వచ్చే సైలెన్సర్లు బిగించుకుని రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు అసౌకర్యానికి గురి కావడమే కాకుండా శబ్ద కాలుష్యం ఏర్పడుతుందన్నారు. ఒక్కోసారి సాటి వాహన చోదకులు ఏకాగ్రత లోపించి ప్రమాదాలకు గురయ్యే అవకాశముందన్నారు. ఈనేపథ్యంలో కంపెనీ ఇచ్చే సైలెన్సర్లను మాత్రమే ఉపయోగించాలని వాహనదారులకు సూచించారు. అధిక శబ్దాలు వచ్చే సైలెన్సర్ల వల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందని పేర్కొన్నారు. తల్లి దండ్రులు కూడా ఆలోచించాలి. రూ. 30 వేల విలువ చేసే సైలెన్సర్లు ప్రత్యేకంగా టూవీలర్లకు బిగించుకుంటున్నారంటే ఆ డబ్బు పిల్లలకు ఏవిధంగా వస్తుందో ఆలోచించాలన్నారు. బైక్ యజమానికి 3 నెలల జైలు, రూ.10వేల వరకు జరిమానాతో పాటు 3 నెలలపాటు లైసెన్స్ రద్దు చేస్తామని ఎస్పీ గారు స్పష్టం చేశారు... వాహనాలు ఎక్కడబడితే అక్కడ పార్కింగ్ చేస్తే వెహికల్ వీల్ లాక్స్ తో చర్యలు..అనంతపురం, పరిసర ప్రాంతాల్లోని రహదారులపై ఎక్కడబడితే అక్కడ వాహనాలను పార్క్ చేసి ప్రజలకు అసౌకర్యం... వాహనాల రాకపోకలకు అడ్డంకులు కల్గిస్తే చట్టపరంగా ఫైన్స్ విధిస్తామన్నారు. రహదారులపై అడ్డదిడ్డంగా పార్క్ చేసిన వాహనాల కోసం కొత్తగా " వెహికల్ వీల్ లాక్స్ " ఉపయోగిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో హెల్మెట్ ధరింపు కీలకమన్నారు. అధిక శాతం రోడ్డు ప్రమాదాలు టూవీలర్ల వల్లేనని... అందునా హెల్మెట్లు ధరించని వారే అధికంగా మృత్యువాత పడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ లు వెంకటేష్ నాయక్ , శ్రీకాంత్ యాదవ్ , శాంతిలాల్ , జగదీష్ ... ఎస్సై లు శ్రీనివాస్ , రుష్యేంద్రబాబు, ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

### ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురం కలెక్టరేట్ జులై 30 ప్రభాతవార్త ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే, పౌర సరఫరాలు, పి జి ఆర్ ఎస్, చుక్కల భూముల ప్రక్రియ తదితర అంశాలలో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత శాఖఅధికారులనుఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ సెక్టార్, సివిల్ సప్లైయిస్, తదితర అంశాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, డీఎస్ఓ, తహసిల్దార్ లు, ఆర్ఎస్డిటిలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ ముఖ్యంగా నిత్యవస రాలసరుకులపంపిణీ సక్రమంగా జరగాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఉన్న తాసిల్దార్లు సిఎస్డిటీలు తప్పనిసరిగా ఎఫ్ పిషాపులనుతనిఖీచేయాలన్నారు. రీ సర్వే పనులను గడువులోగా పూర్తి చేయాలని, రైల్వే ,నెడ్ క్యాప్ క్యాప్ ప్రాజెక్టులకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు. ఈసందర్భంగా ఇప్పటివరకు జిల్లాలో జరిగిన స్టాక్ పంపిణీ వివరాలనుఅడిగితెలుసుకున్నారు. అలాగే ఎం ఎల్ ఎస్ పాయింట్లను ఆర్డీవోలు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మలోలా,డీఎస్ఓవెంకటేశ్వర్లు , ఎడి సర్వే రూప్లానాయక్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరిటెండెంట్ యోగేశ్వరి దేవి, ఈ సెక్షన్ సూపర్టెండెంట్ రియాజుద్దీన్, నెడ్ క్యాప్ కిషోర్ రెడ్డి ఎన్హెచ్ పిడి తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా...ఆంధ్రాలో పి4

( మొదటి పేజీ తరువాయి ) తహశీల్దార్ మారుతిప్రసాద్, మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచు నరేష్, పచ్చ అశోక్, సుబ్బారెడ్డి, నాగే నాయక్, నిమ్మల చంద్రశేఖర్, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, పసుపులేటి శ్రీనివాసులు, జయ రాం, సింగిరెడ్డిపల్లి శ్రీనివాసులు, మహేంద్ర, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, సింగిల్ విండో డైరెక్టర్ నబిరసూల్, ఉమర్‌ఖాన్, సింగిల్ విండో ప్రెసిడెంట్ బెల్లాలచెరువు చంద్ర, ఉమాశంకర్, లక్ష్మినరసప్పయాదవ్, తిరుపాల్, కురుబ మల్లికార్జున, వాల్మీకి సోము, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, కావేరి, రమేష్, బూదిలి ఈడిగ కుమార్, రవినాయక్, మనోహర్, కన్నారెడ్డి, సర్పంచు నరసింహమూర్తి, ఇఒ సుబ్రహ్మణ్యం, సంజ య్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణిలతో పాటు పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

## 13న జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాలు - జడ్పీ సిఇఓ శివశంకర్

అనంతపురం సిటీ, జులై 30 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశాలను ఈ నెల 13న నిర్వహించనున్నట్లు జడ్పి సిఇఒ శివశంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన ఆర్థిక, ప్రణాళిక, పనులు, గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్య స్థాయి సంఘ సమావేశాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. అదే విధంగా అదనపు సమావేశ మందిరంలో మహిళా శిషు సంక్షేమం, వ్యవసాయం, సాంఘీక సంక్షేమ స్థాయి సంఘ సమావేశాల్లో ఆయా కమిటీల అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు స్టాండింగ్ కమిటీ సభ్యులు హాజరు కావాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

**CHANGE OF NAME**

I, GAJJALA NARAYASWAMY CHETHANA (OLD NAME) D/O NARAYANASWAMY GAJJALA ADIMURTHY, H.NO- 1-129, BASAVANA VEEDHI, LEPAKSHI, SRI SATHYA SAI -DT. CHANGING MY NAME FROM GAJJALA NARAYASWAMY CHETHANA TO **GAJJALA NARAYANASWAMY CHETHANA** (NEW NAME) HENCE FORTH I AM BEING CALLED AS **GAJJALA NARAYANASWAMY CHETHANA** FOR ALL PURPOSES

వార్త VAARTHA CLASSIFIEDS **CLASSIFIEDS** వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, Shaik Khader Basha** S/O Shaik Ismail R/O 5/45a Poter's Line, Guntakal, Anantapur, Andhra Pradesh - 515801, have changed my minor son's name from Shaik Mohammed Ruman to **Shaik Mohammed Hussain.**

**(Ro.No.16511)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

04ATP30_04ATP30.qxd 30-07-2025 PM 11:04 Page 1



## సమస్యలులేని నగర పంచాయతీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం : ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ జూలై 30 ప్రభాతవార్త.

మడకశిర నగర పంచాయతీ లోసమస్యలులేని నగర పంచాయతీ గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజులు అధికారులకు తెలియజేశారు.బుధవారం పట్టణం లోని నగర పంచాయతీ కార్యాలయం సమావేశ భవనంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు అధ్యక్షతన నిర్వహి ంచారు. మున్సిపల్ అధికారులు సమావేశం ఎజెండాను చదివి వినిపి చారు. 20 వార్డుల్లో చేపట్టవలసిన సిసి రోడ్లు నిర్మాణం మురికి కాలువల నిర్మాణం త్రాగునీటి సమస్య విద్యుత్ దీపాలు ఏర్పాటుపై కౌన్సిల్ సమా వేశంలో తీర్మానం చేశారు. నగర పంచాయతీ తెలుగుదేశం పార్టీ మున్సిపల్ చైర్మన్ గా నరసింహారాజు బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హజరై న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ: పట్టణంలో ఎలాంటి అక్రమ లేఔట్ లూ ఉన్న వెంటనే తొలగించాలని అధికారులు ఆదేశించారు. మధ్య తరగతి కుటుంబాల వారు నిరుపేదలు ఇల్లు నిర్మించుకుంటుంటే పన్నుల పేరిట వేధించవద్దని తెలియ జేశారు. పట్టణంలో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకో వాలని, తాగునీటి మోటార్ పంపులు కాలిపోతే వెంటనే మరమ్మతులు చేయించి ప్రజలకు సక్రమంగా తాగునీటిని అందించే విధంగా చూడాలని అధికారులకు తెలియజేశారు. అధికారులు ఇల్ల నిర్మాణం ఆపవద్దు అన్ని అన్నారు. పట్టణ అంత వీధి దీపాలు ఏ ర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా త్రాగునిరు, మురికికాలువ,లు వీధి దిపాలకు నిధులలో అధిక ప్రాధాన్యత ఇవ్వలన్నారు. టెండర్ లేకుండా ఒక రూపా యయిా కూడా ఖర్చు చేయ వద్దు అన్నారు .శుక్రవా రం, శనివారం అధికారులు, కౌన్సిల ర్లు వార్డులో తిరిగి సమస్యలు పరిష్కరించాల న్నారు. గత ఐదేళ్లలో బడ్జెట్ అంతా భ్రష్ట పట్టించారన్నారు, నగర పంచాయతీలో త్రాగునీటికి మురికికాలువలు నిర్మాణానికి ఎన్ని నిధులు అవసరమో ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు, వచ్చే సమావేశానికి అధికారు లందరూ తప్పక హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు.ఈ సమావేశం లోఖి మున్సిపల్ కమి షనర్ జగన్నాథ్, వైస్ చైర్ పర్సన్లు ప్రభావతి, వెంకట లక్ష్మ మ్మ,కౌన్సిలర్లు సుభద్ర నాగేం ద్ర .సుజాత, పార్వతి ,ప్రియా ంక ,లక్ష్మయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

## రూ. 2.20 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు

### రూ. 50 లక్షలతో వాల్మీకి సర్కిల్ అభివృద్ధికి కృషి

కళ్యాణదుర్గం, జూలై 30 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం పట్టణములు ప్రధాన కూడలి వాల్మీకి సర్కిల్లో వాల్మీకి మహర్షికి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసా రథి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వంత నిధులు రూ.50లక్షలతో వాల్మీకి సర్కిల్ అభివృద్ధి చేసే ందుకు మంత్రి పార్థసారథితో కలిసి భూమి పూజ చేశారు. వాల్మీకి సర్కిల్లో ప్రస్తుతం ఉన్న విగ్రహాన్ని తొలగించి అధునాత నం గా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం కళ్యాణ దుర్గం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో నూతనంగా నిర్మిం చనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి కాలువ పనుల కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు 2.20 కోట్ల రూపాయలతో చేపట్టనున్న కాలువ పనులకు గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసా రథితో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరించి మురికినీరు రోడ్లపైకి రాకుండా పారిశుధ్యాన్ని అమలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ మున్సిపల్ సిబ్బందిని శాలువా తో ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీ దేవి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బిక్కి రామలక్ష్మి గోవిందప్ప, పట్టణ కన్వీనర్ శర్మాస్ వలి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజశేఖర్, కౌన్సిలర్లు అచ్చుపల్లి అనిత, మహిళ నాయకురాలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



వాల్మీకి మహర్షికి పూజలు చేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



పాత బస్టాండ్ వద్ద అభివృద్ధి కార్యక్ర మాలకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

## వైభవంగా ఉండబండ వీరభద్రస్వామి రథోత్సవం

### - నేత్రపర్వంగా వీరభద్రస్వామి, భద్రకాళీ అమ్మవార్ల కళ్యాణోత్సవం
### - చుట్టు ప్రక్కల గ్రామాలు, కర్నాటక నుండి భారీగా తరలివచ్చిన భక్తులు

ఉరవకొండ, జూలై 30 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో వెలసిన వీరభద్రస్వామి రథోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ శుద్ధ షష్టి బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఉత్సవ విగ్ర హాలను మేళ తాళాలతో రథంవద్దకు తీసుకొచ్చి అందులో కొలువుదీర్చి సాంప్రదాయ పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు వీరభద్ర, హర హర మహాదేవ శంభో శంకర అంటూ రథా న్ని లాగారు.



భక్తులు రథాన్ని లాగుతున్న దృశ్యం



ప్రత్యేకాలంకరణల్లో వీరభద్రస్వామి మూలవిరాట్



ప్రత్యేకాలంకరణలో భద్రకాళీ అమ్మ వారి మూలవిరాట్

రథోత్సవ కార్యక్రమంలో చుట్టు ప్రక్కల గ్రామాల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చా రు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్ కుమార్, ఉత్సవ దాతలు, అన్నదాన కమిటీ అధ్యక్షులు దండిన శివానంద, సులోచన, దండిన కిశోర్‌కుమార్, దర్శనా, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు పి.శశిధర్ గౌడ్, కె.రుద్రప్ప, వి.వీర భద్ర ఆచారి తదితరులు పాల్గొన్నారు.

**శాస్త్రోక్తంగా జరిగిన వీరభద్రుడి కళ్యాణోత్సవం :** భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణోత్సవం కన్నుల పండువగా శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం 4 గంటల నుండి సుప్రభాత సేవ నిత్యార్చనలు, అష్టబలి సహిత అగ్నిగుండ ప్రవేశం, 5 గంటలకు స్వామివారు, అమ్మవార్లకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ఉత్సవవ మూర్తులకు మహాస్నపనము పూజలు కొనసాగాయి. భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వార్ల ఉత్సవమూర్తులను ప్రధానాలయంలో శోభాయమానంగా తీర్చిదిద్దిన కళ్యాణ వేదికలో కొలువు దీర్చి వేదపం డితుల మంత్రోశ్చరణల మధ్య మేళతాళాలు మంగళ వాయి ద్యాల నడుమ కళ్యాణోత్సవాన్ని నిర్వహించగా వందలాది మంది పాల్గొని మహాదేవుడి కళ్యాణోత్సవాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు.

## ఆర్థిక ఎదుగుదలకు చేయూతనివ్వండి - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి(కలెక్టరేట్) జూలై, 30, ప్రభాతవార్త

పి4 కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు చేయూతనివ్వాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జిల్లాలోని వివిధ భారీ పరిశ్రమల యజమానుల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) పై జిల్లాలోని వివిధ భారీ పరిశ్రమల యజమానుల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పి4 కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) క్రింద జిల్లాలోని వివిధ భారీ పరిశ్రమల యజమానుల ప్రతినిధులతో బిలో పవర్టి లైన్ క్రింద ఉన్న 20 నిరుపేద ప్రజలకు పి4 కార్యక్రమం ద్వారా ఆర్థికంగా ఎదగడానికి చేయూతనివ్వాలని అన్నారు. 2029 సంవత్సరంలోపు వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ అన్నారు. పి4 కార్యక్రమంలో భాగంగా నిరుపేదల అవసరాలను బట్టి సహాయం అందించాలని, కుటుంబాలను దత్తత చేసుకోవాలని, అలాగే వెసులు బాటును చేసుకొని ఒక గ్రామాన్ని కూడా దత్తత తీసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పాటు ను ఇవ్వాలని అన్నారు. ఈ విషయంపై ఆయా పరిశ్రమలు యజ మానులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్ కుమార్, పరిశ్రమల శాఖ జిఎం నాగరాజా, డిక్కీ జోనల్ ప్రతినిధి కోలా వెంకటరమణ, వివిధ భారీ పరిశ్రమల ప్రతిని ధులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

## విభజన సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### - బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవను కోరిన రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు నాగార్జున రెడ్డి

అనంతపురం, జులై 30 ప్రభాతవార్త బ్యూరో

విభజన సమయంలో రాష్ట్రానికి, రాయలసీమకు ఇచ్చిన మామీలను అమలు చేయాలని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవను కలిసి వినతిపత్రం అందజేశారు. తరతరాలుగా ఎన్నో త్యాగాలు చేసిన రాయలసీమ ప్రాంతానికి 2014 విభజన తర్వాత న్యాయము జరుగుతుందని ఎదురు చూశాము. కానీ ఏపిలో ఆధిపత్య రాజకీయాలతో ఒక పార్టీ వారు శ్రీబాగ్ ఒప్పందాన్ని తుంగలో తొక్కి తుంగభద్ర, కృష్ణానదులపై రాయలసీమ ప్రాంతంలో ప్రాజెక్టులను నిర్మించకుండా జలవనరులను వృథాగా సముద్రం పాలు చేస్తూనే ఉన్నారన్నారు. అంతేకాక రాజధాని నిర్మాణం పేరుతో మరోసారి నిర్బంధ అభివృద్ధి కేంద్రీకరణ ఒకే చోట అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తూ రాయలసీమ ప్రాంతంలో అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నారు. గత ప్రభుత్వం కూడా విపరీతమైన ఉచిత సంక్షేమ పథకాలతో జలవనరులను నిర్వీర్యం చేసి, రాయలసీమ అభివృద్ధిని, ప్రాజెక్టుల నిర్మాణాలను నిర్లక్ష్యం చేశారు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ఉన్న రాయలసీమ ప్రాంతం కేంద్ర జోక్యం కోరుతోంది. ఎందుకంటే తుంగభద్ర, శ్రీశైలం డ్యామ్‌లలో 135 టీఎమ్‌సిలు పట్టని విధంగా విపరీతమైన పూడిక ఏర్పడి రాయలసీమ ప్రాంత నికర జలాల వాటాకు కోత పడుతోంది. దామాషా పద్ధతిలో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు మాత్రం ఇప్పటికే అప్పర్ భద్ర, పాలమూరు రంగారెడ్డి మ ఒదలగు ప్రాజెక్టులను నిర్మించుకొని వారి వాటా నీటిని ప్రత్యామ్నాయ పద్దతులలో సాధజంచుకుంటూనే ఉన్నాయి. కానీ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఆధిపత్యర ఆజకీయాలతో తుంగభద్ర సమాంతర కాలువ గుండ్రేవుల, రాయలసీమను ఎత్తిపోతల పథ కం మొదలగు ప్రాజెక్టులను నిర్మించకుండా నిర్లక్ష్యం చేస్తూనే ఉన్నారు. కనీసం కేంద్రం కృష్ణానదిపై నేషనల్ హైవేలో భాగంగా నిర్మించతలపెట్టిన తీగెల వంతెన బదులుగా బ్రిడ్జ్ కమ్ బ్యారేజ్ నిర్మించాలని గత ప్రభుత్వంగానీ ఈ ప్రభుత్వంగాని కేఉంద్రాన్ని కోరలేదు. కావున రాయలసీమ ప్రాంతంపై కేంద్రం ప్రత్యేక చొరవ చూపే లాగా మీరు మాపై దయుంచి తుంగభద్ర, కృష్ణా నదులపై ప్రాజె క్టులను జాతీయ ప్రాజెక్టులుగా నిర్మించడానికి కృషి చేయాలని సవినయంగా ప్రార్తిస్తూ ఉన్నామన్నారు. అదే విధంగా విభజన హామీలైన భుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీని, కడప, ఉక్కు పరిశ్రమ నిర్మాణం వెంటనే కేంద్రం చేపట్టాల ని కోరుతున్నామన్నారు.



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవను కలిసిన రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు నాగార్జున రెడ్డి

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### - పాత్రికేయునికి ఆర్థిక సహాయం అందించిన మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

బుక్కపట్నం, జూలై 30, ప్రభాతవార్త

జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని రాష్ట్ర బీసీ సాంఘిక సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ, పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన బుక్కపట్నంలో జరిగిన ఓ కార్యక్రమంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతున్న హిందూపురం పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు రాజగోపాల్ కు ఏపీయూడబ్ల్యూజే సంక్షేమ నిధి నుండి మంజూరు చేసిన చెక్కును మంత్రి, ఎమ్మెల్యేల చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, ఏపీయూడబ్ల్యూజే సంక్షేమ నిధి నుండి 30 వేల రూపాయల మొత్తాన్ని అనారోగ్యంతో బాధపడుతున్న రాజగోపాల్కు అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే అత్యంత బలమైన జర్నలిస్ట్ యూనియన్ ఏపీయూడబ్ల్యూజేనే అని, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి.పుల్లయ్య, డి.బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ము రళి, హిందూపురం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేం ద్ర, రాజగోపాల్, హిందూ పురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, సీనియర్ పాత్రికేయులు వంశీకృష్ణ, శ్రీరాములు, ప్రశాంత్, మారు తి, గణేష్, సాయి కుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



రాజగోపాల్ కు ఆర్థిక సహాయం చెక్కును అందిస్తున్న మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలు

## బటన్లు నొక్కి.. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో వదిలేసిన వైసీపీ ప్రభుత్వం

**( మొదటి పేజీ తరువాయి )** వచ్చిన వెంటనే రాయలసీమ ప్రాజెక్టులకు నిధులు కేటాయించారని.రూ 3500 కోట్లతో హంద్రీనీవా ప్రాజెక్టుకు ప్రాధాన్యతలిచ్చారని అన్నారు. కళ్యాణదుర్గం ప్రాంత రైతులకు జీవనాడి అయిన బీటీపీ ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం పట్టించుకోలేదని అయితే నేడు ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవ తీసుకొని ప్రాజెక్టు పనులను చేపట్టారన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా సమస్యలు తెలుసుకోవడం ద్వారా రి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చాపిరి దగ్గర వరకు నీళ్లు వస్తున్నా మిగిలిన ఒకటిన్నర కిలోమీటర్ కాలువ తవ్వకపోవడంతో చాపిరి చెరువుకు నీళ్లు రాకుండా ఆగిపోయాయని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో తిరిగి కాలువ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, రైతులు కూడా సహకరిస్తే త్వరలోనే పనులు పూర్తి చేసి చెరువుకు నీళ్లు తీసుకువస్తామన్నారు. కళ్యాణదుర్గం రైతుల జీవనాడి బి టి పి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులను నిర్దేశించిన సమయంలోనే పూర్తి చేసి 114 చెరువులకు సాగునీరు అందిస్తామని హర్షధ్వ నాల మధ్య తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బీటీపీ ప్రాజెక్టు నిర్మాణానికి ఇస్తున్నారని తెలి పారు. గత ప్రభుత్వఅవకతవకల కారణంగా చాలా మంది లబ్దిదారులకు ఇ ల్లు మంజూరు కాలేదని అన్నారు.చాపిరి పంచాయతీకి గతంలో ఒక రూ పాయి అభివృద్ధికి కూడా నోచుకోలేదన్నారు. అయితే నేడు 50 లక్షల రూ పాయల తో సీసీ రోడ్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామ న్నారు.. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచాం, తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అంతమందికి ఇచ్చాం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిం డర్లు అందిస్తున్నాం, వచ్చే నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నాం, అదే నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వబో తున్నామని తెలిపారు.. రాబోవు రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి ప్రజల సమస్యలు తీరుస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివ యాదవ్, పార్టీ పరిశీలకులు నాగేశ్వర యాదవ్, స్థానిక నాయకులు చైర్మన్ బోయ లక్ష్మీదేవి, మోరేపల్లి మల్లికార్జున, కర ణం రామ్మోహన్ చౌదరి, వై పి రమేష్, బిక్కి రామలక్ష్మి గోవింద ప్ప, రాజశేఖర్, పెద్ద ఎత్తున తరలివచ్చిన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలి గ్రీన్ గార్మెంట్స్ పరిశ్రమను సందర్శించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్

అనంతపురం, జులై 30 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా పామిడి మండలం గజలంపల్లి గ్రామ సమీపంలో ఉన్న ప్రముఖ గార్మెంట్స్ తయారీ కేంద్రం వాలి గ్రీన్ గార్మెంట్స్ ఇండస్ట్రీని ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు టిడిపి సీనియర్ నాయకుడు, వాలి గ్రీన్ ఇం డస్ట్రీ అధినేత, పి.జె.ఆర్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ వ్యవ స్థాపక అధ్యక్షుడు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి స్వాగతం పలికారు. ఆయనతో పాటు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి కూడా ఈ సందర్శనలో పాల్గొన్నారు. వివిధ తయారీ విభాగాలను పరిశీలించిన అనంతరం పి.వి.ఎన్ మాధవ్ మాట్లా డుతూ.. గతంలో బిజెపి, టిడిపి ఆధ్వర్యంలో ఉ మ్మడి అనంతపురం జిల్లాలో కియా పరి శ్రమ తీసుకొచ్చామని వేలాది మందికి కరువు జిల్లాగా పేరు పొందిన అనంత పురం జిల్లాలో జీవనో పాధిని కల్పించామని, ప్రజలకు, ప్రభుత్వానికి ఆదా యం వనరులను పెంచే కార్యక్రమాలు ఎన్నో చేశామని అదే తరహాలో ప్రస్తు త కూటమి ప్రభు త్వంలో కూడా ఆర్థిక అభివృద్ధి కోసమై నిరంతర కృషి చే స్తామని తెలిపారు. ఈ సందర్భంగా పరిశ్రమలో ఉన్న ఉపాధి అవకాశాలు, స్థానిక అభివృద్ధి పై కూడా వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో పలు వురు బీజేపీ కార్యకర్తలు, టిడిపి నేతలు, పరిశ్రమ ఉద్యోగులు హాజరయ్యారు.







వాలి గ్రీన్ గార్మెంట్స్ పరిశ్రమను సందర్శిస్తున్న బిజెపి ఇరాష్ట్ర అధ్యక్షులు పివి.ఎస్.మాధవ్

## క్షేత్రస్థాయి నుంచి బిజెపి బలోపేతమే లక్ష్యంగా పని చేస్తాం

**( మొదటి పేజీ తరువాయి )** త్వరలో రాయలసీమకు రాబోతోందని ఆయన పేర్కొన్నారు. పాడి పరిశ్రమలు కొంత మంది శాసిస్తుండటం వల్లే పాడి రైతులకు మంచి రేటు రావడం లేదని ఆయన అభిప్రాయ పడ్డారు. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకై రుణాలను అందించేందుకు కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో పెనుకొండ, కళ్యాణదుర్గంతోపాటు అనేక చారిత్రాత్మక కోటలు, దేవాలయాలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేసి జిల్లా సాంస్కృతిక వైభవాన్నిప్రపంచానికి చాటి చెప్పే దిశగా కేంద్రంతో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఆలోచన విధానాలను తెలుసుకుంటున్నామని వారి ఆలోచన విధానాలకు అనుగుణంగా పథకాలను తీసుకురానున్నామన్నారు. కేంద్రంలో ఎన్డీయే అధికారంలో వచ్చిన తర్వాత అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయని, ప్రతి ఇంటి తలుపు తట్టి కేంద్రం అందించిన పథకాలను, అభివృద్ధిని వివరిస్తామని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆయా కార్యక్రమాలలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, పార్టీ సీనియర్‌నేతలు సందిరెడ్డి శ్రీనివాసులు, చిరంజీవిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, లలిత్‌కుమార్, రత్నమయ్య వెంకటేశ్వర్‌రెడ్డిలతోపాటు పలువురు పార్టీ ముఖ్యనేతలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ అభివృద్ధి గ్యారెంటీ

### - అందుకు మా పరిపాలన తీరే వారెంటీ - శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 30 ప్రభాతవార్త

బాబుషూరిటీ అభివృద్ధి గ్యారెంటీ.. అందుకు మా పరిపాలన తీరే వారెంటీ అం టూ ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే బం డారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. బుధవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ నేడు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అంటూ అపద్దాలు ప్రచారం చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీ మీరు నడుస్తున్న రోడ్లు, వేసింది మేము కాదా, డ్రైనేజీలు వేసింది మేము కాదా, మీ అపద్దాలు కలుపవలసింది ఆ డ్రైనేజీలోనే అన్నారు. గత ప్రభుత్వం ఎన్నో తప్పులు చేసింది. మీ మోసం మీ పరిపాలన ఏ విధంగా ఉందో ప్రజలు చూసి తగిన బుద్ధి చెప్పారని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో 2024-25 వరకు జరిగిన అవినీతిలో దాదాపుగా 1,22,975 రూపాయలు చనిపోయిన వారి పేరు మీద డ్రా చేయడం జరిగిందని బుక్కరాయ సముద్రం మండలంలోనే దాదా పు 2 కోట్లు అవినీతి జరిగిందని సామాజిక తనిఖీలో తేల్చారన్నారు. ఉపాధి హామీ పనులు జెసిబిలతో చేయించి ప్రజల సొమ్మును దండు కున్నారని, మీ అవినీతి ఎంతలా ఉంటుందంటే సముద్రానికి అంతం లేదు, మీ అవినీతికి అంతం లేదు అన్నట్టు ఉందన్నారు. ఆ తప్పులు చేసిన వ్యక్తులను చట్ట ప్రకారం శిక్షజస్తూ ప్రజలకుల ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సమానంగా చూసుకుంటూ, చేసుకుం టూ ముందుకె ళ్తున్నటు వంటి ప్రభుత్వం మా కుటమి ప్రభుత ్వం అన్నారు. చదువుకునే విద్యార్థుల నుంచి ముసలి అవ్వాతాతలకు సంక్షేమాన్ని అందిస్తున్నటువంటిది మా కూటమి ప్రభుత్వం అన్నారు. విద్యార్థులకు తల్లికి వందనం, అవ్వాతా తలకు ఎన్టీఆం భరోసా పెన్షన్, ఫీజు రీయెంబర్స్‌మెంట్, మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్ శిక్షణ, ఉచిత మిషన్ అందించబోతున్నామని, ఇలా ప్రతి వర్గాన్ని ఆదరిస్తూ ముందుకెళ్తున్నా మన్నారు. అన్నదాత సుఖీభవ ఆగస్టులో అందించనున్నట్లు తెలిపారు. అన్న క్యాంటీన్ల ద్వా రా ఎంతో మంది పేద ప్రజల కు కడుపు నిండుతోందని, డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కలం చూడం, మతం చూడం, వర్గం చూడం అంటూ అందరినీ సమానంగా మోసం చేసిన వ్యక్తి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి అని, ప్రజలు మాకు ఇచ్చిన మెజార్టీ ప్రకారం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా మా పరిపాలన కొనసాగిస్తున్నామన్నారు. మీకు ప్రజల్లోకి వెళ్లడానికి అవకాశం లేదు, అవకాశాన్ని సృష్టించుకుని బాబుషూరిటీ మోసం గ్యారెంటీ అంటూ మీరు ప్రజలను మోసం చేయడానికి బయల్దేరారని విమర్శించారు.

## జాతీయ రహదారుల అభివృద్ధికై కేంద్ర మంత్రిని కలిసిన ఉమ్మడి జిల్లాల ఎంపీలు

**( మొదటి పేజీ తరువాయి )** అభివృద్ధికి ఎంతో కీలకమనీ వివరించారు. బెంగళూరులోని యలహంక నుండి ఆంధ్రప్రదేశ్లోని సోమందేపల్లి వరకు ఉన్న 120 కిమీ రహదారిని అభివృద్ధి చేయాలని అభ్యర్థించారు. ఏ డబ్ల్యు ఐ ఎన్ సిటీ దొడ్డబళ్లాపుర్, టెక్స్‌టైల్, తయారీ పరిశ్రమలకు కేంద్రంగా ఉండగా గౌరిబిదనూరు చిన్నతరహా పరిశ్రమల కేంద్రంగా మారుతోందన్నారు. హిందూపురంలో పెద్ద ఎత్తున టెక్స్‌టైల్, ఉక్కు, సిమెంట్ పరిశ్రమలు ఉన్నాయని, పెనుకొండలో కియా మోటార్స్, బెల్, నాసిన్వంటి కీలక పరిశ్రమలు ఉన్నాయి.బీఈ రహదారి అభివృద్ధితో రవాణా, వాణిజ్యం, ఉపాధి, యాత్రికులకు వెసులుబాటు వంటి అనేక లాభాలు లభిస్తాయని చెప్పారు. ఈ మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్ర మంత్రిని కోరడం జరిగిందన్నారు.

## విశ్వసనీయతకు పట్టం.. అమర్ దేవేంద్రకు అందలం

**( మొదటి పేజీ తరువాయి )** చేసింది. ఆనాడు హిందూపురంలో ఏర్పాటుచేసిన బిసి చైతన్య మహా సదస్సు భారీ ఎత్తున నిర్వహించడంతో రాష్ట్రంలోనే ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చి పెట్టింది. ఈ క్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చ ఉపాధ్యక్షులుగా, ఏడు జిల్లాల జోనల్ ఇన్చార్జిగా కూడా కీలక పదవులు కట్టబెట్టి అధి ష్టానం సముచిత ప్రాధాన్యత ఇచ్చింది. ఇదిలా ఉం డగా పుట్టపర్తిలో గురువారం జరగనున్న పార్టీ జిల్లా స్థాయి మహాసభకు రాష్ట్ర అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు వస్తుండటంతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అమర్ దేవేంద్ర మాట్లాడుతూ సదస్సు కు జిల్లా శ్రేణులు తరలిరావాలని పిలుపుని చ్చా రు. తన రాజకీయ గురువు, అన్న అయిన పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, పార్టీ రాష్ట్ర అధిష్టానం ఆశీస్సు లతో రెండోసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమి తులయ్యానని కృతజ్ఞ తలు తెలిపారు. పార్టీ సీనియర్ నేత మేడికుర్తి హరి, ఇతర పార్టీ పెద్దలు ఆశీస్సులతో తనకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. హిందూ పురంలో బిజెపిలో ఉన్న గ్రూపు తగాదాల అంశం పై మాట్లాడుతూ రాజకీయ పార్టీలన్నాక చిన్న చిన్న అభిప్రా య భేదాలు ఉంటాయని, అందరినీ కలుపుకొ ని పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, జిల్లా అధ్యక్షులు శేఖర్ నేతృత్వంలో అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో పార్టీ ప్రతిష్టను మరింత పెంచుతా మని ధీమా వ్యక్తం చేశారు.



స్థానిక జి ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం రాత్రి కార్పొరేటర్ టీవీ చంద్రమోహన్ రెడ్డి, ప్రమీల దంపతుల కుమారుడు సాయి కిరణ్ రెడ్డి, కీర్తి రెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. వైసిపి జిల్లా అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, వైసీపీ నేతలు తోపుదుర్తి భాస్కర్ రెడ్డి, వెన్నపూస గోపాల్ రెడ్డి, కోగటం విజయభాస్కర్ రెడ్డి, నల్లపరెడ్డి, అనంత చంద్రారెడ్డి, శేఖర్ బాబు, టిడిపి మహిళా నేత, మాజీ మేయర్ స్వరూప తదితర నాయకులు పెద్ద ఎత్తున హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు..

## పార్లమెంట్ సమావేశాల్లో 377పై ప్రశ్నించిన అంబికా లక్ష్మీనారాయణ



ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం, జులై 30 ప్రభాతవార్త బ్యూరో

పార్లమెంట్ సమావేశాల్లో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నియమం 377పై ప్రశ్నించారు. రాయలసీమ ప్రాంతంలో వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు సరిగ్గా పండకపోయినా, అక్కడి ప్రజలు తమ జీవనోపాధిగా చేనేతను ఎంచుకొని, తరతరాలుగా ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 3.5 లక్షల మంది చేనేత కార్మికులు ఉన్నారని, వారిలో చాలామంది వృద్ధులు అయినప్పటికీ ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం కొన్ని మంచి కార్యక్రమాలు తీసుకువచ్చిందని ఆయన చెప్పారు. ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వారికి నెలకు రూ. 4,000 చొప్పున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వడం, చేనేత యూనిట్లకు 200 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ ప్రకటించడం వంటి విషయాలను ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండా ఈ రంగం నిలబడడం కష్టమని పేర్కొంటూ, కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ తీసేయాలని, చేనేత చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, నకిలీ పవర్‌లూమ్ ఉత్పత్తులపై చర్యలు తీసుకోవాలని, ఆధునిక యంత్రాలపై సబ్సిడీ ఇవ్వాలని కోరారు. "ఇవి చిన్న విషయాలు కావు... మన సంస్క ృతి, సంప్రదాయాల్ని కాపాడే ఆయువులు", అని అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. చేనేత కళ ద్వారా మన దేశ సంప్రదాయాన్ని నిలిపే ఈ వృత్తికి ప్రభుత్వం మరింత బలమైన మద్దతు ఇవ్వాలని కోరారు.